క్లుప్తంగా

మాజీ కేంద్రమంత్రి కృపారాణిని కలిసిన తిలక్



కృపారాణి దంపతులతో పేరాడ తిలక్

టెక్కలి: మాజీ కేంద్రమంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి రామ్మోహన్‌రావు దంపతులను వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్ ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. పార్లమెంటరీ ఇన్‌చార్జిగా అధిష్టానం తనను నియమించడంతో మర్యాద పూర్వకంగా కృపారాణిను కలిశారు. ఈయనతో పాటు నాయకులు ఎన్.శ్రీరామ్మూర్తి, చిన్ని జోగారావు, జె.జయరాం, ఎ.విష్ణు, తమిరె ఫల్గుణరావు, కణితి నారాయణమూర్తి, ఎ.కళ్యాణి తదితరులు ఉన్నారు.

తోటి విద్యార్థికి సాయం



సోమేశ్వరరావుకు సాయం అందిస్తున్న స్నేహితులు

నందిగాం: నందిగాం ఉన్నత పాఠశాలలో 1996–97 బ్యాచ్ పదో తరగతి విద్యార్థి నర్సిపురం సోమేశ్వరరావు పక్షవాతం బారిన పడి ఆర్థికంగా ఇబ్బందిపడుతున్నాడు. విషయం తెలుసుకున్న తోటి స్నేహితులు పండగ సందర్భంగా ఆదివారం సోమేశ్వరరావు ఇంటికి వెళ్లి రూ.20వేలు అందించి అండగా నిలిచారు. కార్యక్రమంలో డాక్టర్ మాదిన జయంతిరావు, సనపల గోపాలరావు, బొంగి సుశీల, జిగణ షణ్ముఖరావు, కోనారి ప్రభాకర్, బల్ల శ్రీనివాసరావు, నర్సిపురం ఉమారావు, సీమ భాస్కరరావు, తాడి వెంకటరావు పాల్గొన్నారు.

పద్మనాభం మార్గం అనుసరణీయం



పద్మనాభం చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న నాయకులు

కాశీబుగ్గ: శ్రీకాకుళం రైతాంగ విప్లవ వైతాళికుడు మార్పు పద్మనాభం మార్గం అనుసరణీయమని వక్తలు పేర్కొన్నారు. కాశీబుగ్గ బస్టాండ్ ఆవరణలో పద్మనాభం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో వామపక్ష నాయకులు, ప్రజాసంఘాల నేతలు, అభిమానులు పాల్గొన్నారు.

మానవ సంబంధాలను గౌరవించాలి



సీఐ శంకరరావును సన్మానిస్తున్న నేతలు, సిబ్బంది

వజ్రపుకొత్తూరు: మానవ సంబంధాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని బదిలీపై అనకాపల్లి వెళ్లిన కాశీబుగ్గ రూరల్ సీఐ జి.శంకరరావు అన్నారు. ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ఐ వై.మధుసూధనరావు అధ్యక్షతన నిర్వహించిన వీడ్కోలు సభలో శంకరరావును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు కొర్రాయి గోపీకృష్ణ, బొత్స షణ్ముఖరావు, ఏఎస్ఐ జిన్నారావు, హెచ్‌సీ పాపారావు తదితరులు పాల్గొన్నారు.

పవన్‌కు సన్మానం



పవన్‌ను అభినందిస్తున్న శ్రీశయన సంఘ ప్రతినిధులు

సోంపేట: కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన యూపీఎస్‌సీ పరీక్షల్లో ప్రతిభ కనబర్చి జూనియర్ జియాలజిస్టు ఉద్యోగం సాధించిన పలాసపురం గ్రామానికి చెందిన నామాల పవన్‌ను శ్రీశయన చైతన్యదీపిక ఆధ్వర్యంలో ఆదివారం సన్మానించారు. కార్యక్రమంలో శ్రీశయన కార్పొరేషన్ డైరెక్టర్ దేవాడ మోహనరావు, సంఘ ప్రతినిధులు పొడుగు కామేష్, దుద్ది శ్రీనివాస్, దుద్ది బాలరాజు, దుద్ది లక్ష్మీనారాయణ, దుద్ది వీర్రాజు, బి.జానకిరావు తదితరులు పాల్గొన్నారు.



కాశీబుగ్గ: మహేశ్వరమ్మ ఆలయం వద్ద భోగిమంట వద్ద స్థానికులు



నందిగాం: కొండివీధిలో భోగి మంటలు వేస్తున్న యువకులు



కంచిలి: బలియాపుట్టుగ కాలనీలో భోగి మంట వద్ద స్థానికులు



పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ గాంధీనగర్‌లో భోగిమంట

భోగి మంటలు.. ముత్యాల ముగ్గులు

సంక్రాంతి సంబరాలు భోగి మంటలతో ప్రారంభమయ్యాయి. ఆదివారం ఉదయం అన్ని గ్రామాల్లో ఉదయం నుంచే భోగి మంటల సందడి మొదలయింది. మహిళలు ఇళ్ల ముందు రంగు రంగుల ముగ్గులు వేసి సూర్యోదయానికి స్వాగతం పలికారు. ఎక్కడెక్కడో ఉన్న బంధువులు, గ్రామస్తులు స్వగ్రామాలకు చేరుకొని వేడుకల్లో పాలుపంచుకున్నారు. ఉద్దాన ప్రాంత గ్రామాల్లో యువతీ యువకులకు ఆటల పోటీలు నిర్వహించారు. భోగి రోజును ప్రారంభమైన ఈ పోటీలు కనుమ వరకు కొనసాగుతాయి. రాత్రి పూట సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

- సాక్షి నెట్‌వర్క్



ఇచ్ఛాపురం రూరల్: ముగ్గులు వేస్తున్న బాలికలు



కవిటి: బిగొనపపుట్టుగలో భోగిమంటల వద్ద రైతులు



ఇచ్ఛాపురం: తొమ్మిదో వార్డులో భోగిపిడకలు వేస్తున్న చిన్నారులు



కోటబొమ్మాళి: కొత్తమ్మతల్లి గుడి వద్ద భోగి పండగ



ఇచ్ఛాపురం: శివానందగిరిపై ముగ్గులు వేస్తున్న మహిళలు



కాశీబుగ్గ: హరిదాసు వేషధారణలో బ్రాహ్మణవీధికి చెందిన అద్విక్‌నంద త్యాడి



సోంపేట: కొర్లాం గ్రామంలో భోగి వేడుకలు



ఇచ్ఛాపురం రూరల్: డొంకూరులో ఇళ్ల ముందు రంగవల్లులు



ఇచ్ఛాపురం రూరల్: సంక్రాంతి సంబరాల్లో సంప్రదాయ వస్త్రధారణలో బాలికలు



ఇచ్ఛాపురం: రంగవల్లిక పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేస్తున్న గ్రామపెద్దలు



పలాస: మామిడిపల్లి గ్రామంలో కబడ్డీ పోటీలు



ఇచ్ఛాపురం రూరల్: ఆంధ్రా-ఒడిశా సరిహద్దు గ్రామాల్లో ముగ్గులు వేస్తున్న ఉత్కళాంధ్ర మహిళలు



టెక్కలి: రోటరీనగర్ సత్యసాయి శాంతి సుధా మందిరంలో భోగి వేడుకలు



ఇచ్ఛాపురం రూరల్: లక్ష్మీపురంలో భోగి మంట

దాతలు దిగివచ్చిన వేళ!

సంక్రాంతి సందర్భంగా పలువురు దాతలు ఔదార్యం చూపిస్తున్నారు. తమవంతుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేదలకు అండగా నిలుస్తున్నారు. నగదు, సరుకులు, వస్త్ర రూపంలో సాయం చేస్తూ సేవా నిరతిని చాటుకుంటున్నారు.

-సాక్షి నెట్‌వర్క్



కాశీబుగ్గ: వలంటీర్లకు వస్త్రాలు పంపిణీ చేస్తున్న 12వ వార్డు కౌన్సిలర్ పోతనపల్లి ఉమ, హరిప్రసాద్



కాశీబుగ్గ: 224 మందికి వస్త్రాలు, నిత్యావసర సరుకులు అందిస్తున్న పలాస వైశ్యసంఘం పెద్దలు



కాశీబుగ్గ: తెలగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 23 మందికి వస్త్రదానం



కాశీబుగ్గ: జీడి కార్మికుడి కుటుంబానికి సరుకులు అందిస్తున్న యువత



సంతబొమ్మాళి: నౌపడలో వృద్ధులకు సరుకులు అందజేస్తున్న స్పందన యువజన సంఘ సభ్యులు



కోటబొమ్మాళి: బిర్లంగిలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సూక సత్యరాజు ఆధ్వర్యంలో చీరల పంపిణీ

సంక్రాంతి శుభాకాంక్షలు

టెక్కలి: సంక్రాంతి పండగ సందర్భంగా టెక్కలి నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు వేర్వేరుగా ప్రకటనలు విడుదల చేశారు.

సంతోషంగా ఉండాలి..



సంక్రాంతి పర్వదినాన్ని ప్రజలంతా సంతోషంగా జరుపుకోవాలి. ముఖ్యంగా రైతుల ఇంటి సిరిసంపదలు వెల్లివిరియాలి. సంక్షేమ పాలన దిశగా జిల్లాను అభివృద్ధి చేసిన సీఎం వైఎస్ జగన్‌కు అందరూ మరోసారి అండగా నిలవాలి.

– పేరాడ తిలక్, వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి

సిరిసంపదలు వెల్లివిరియాలి..



ప్రతీ ఇంట్లో సంతోషాలు కలగాలి. సంక్రాంతి, కనుమ పండగలతో నియోజకవర్గ ప్రజలంతా ఆనందంగా ఉండాలి. వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసిన సీఎం జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేద్దాం.

– దువ్వాడ శ్రీనివాస్, వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జి

ప్రతి ఇంటా ఆనందం..



సంక్రాంతి ప్రతీ ఇంటా ఆనందాలు తేవాలి. రైతులు అన్ని వర్గాలు సంతోషంగా ఉండాలి. రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందజేస్తున్న సంక్షేమ పాలన కొనసాగాలి.

–డాక్టర్ కిల్లి కృపారాణి, మాజీ కేంద్రమంత్రి

అ‘పూర్వ’ కలయిక



వృద్ధాశ్రమంలో కలిసిన పూర్వ విద్యార్థులు

కంచిలి: మండలంలోని మండపల్లిలో సీతయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమం వద్ద సోంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1995–96 బ్యాచ్ పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. పదో తరగతి పూర్తిచేసి సుదూర ప్రాంతాల్లో స్థిరపడిన మిత్రులు, స్వగ్రామాల్లో స్థిరపడిన మిత్రులంతా ఒకచోట చేరి వారి పాతజ్ఞాపకాలను, మధుర స్మృతులను గుర్తుచేసుకున్నారు.

తిలక్ నియామకంపై హర్షం



నందిగాం: శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా పేరాడ తిలక్‌ను నియమించడంపై పలాస నియోజకవర్గ కళింగ సంఘం సభ్యులు, నందిగాం మండలం కవిటి అగ్రహారం పంచాయతీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం నందిగాం వైఎస్సార్ సీపీ కార్యాలయంలో తిలక్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

కళింగ సంఘ సభ్యులతో పేరాడ తిలక్

వైభవంగా గోదా రంగనాథుల కల్యాణం



కవిటి: లోళ్లపుట్టుగలో గోదారంగనాథుల కల్యాణ ఉత్సవం



ఇచ్ఛాపురం: జగన్నాథ ఆలయంలో గోదాదేవి రంగనాథుల కల్యాణం



వజ్రపుకొత్తూరు రూరల్: రిట్టపాడులో పూజలు చేస్తున్న మహిళలు

కవిటి: మండలంలోని లోళ్లపుట్టుగ కల్యాణవేంకటేశ్వర ఆలయం, కవిటి పట్టాభిరామ ఆలయం, ప్రగడపుట్టుగ కోదండరామాలయం, భైరిపురం సీతారామాలయంలలో ఆదివారం భోగిపండుగను పురస్కరించుకుని గోదా రంగనాథుల కల్యాణోత్సవాన్ని కన్నులపండువగా నిర్వహించారు. పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాల్ని స్వీకరించారు.

ఇచ్ఛాపురం: పట్టణంలోని గిలాయివీధిలో వేంకటేశ్వరస్వామి దేవాలయం, జగన్నాథస్వామి దేవాలయాల్లో గోదాదేవి, రంగనాధుల కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు రూరల్: రిట్టపాడులో గోదా కల్యాణం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

టెక్కలి: స్థానిక లక్ష్మీ నృసింహాస్వామి, శ్యామసుందర స్వామి ఆలయాల్లో గోదా రంగనాథుని కల్యాణ మహోత్సవాలు నేత్రపర్వంగా జరిగాయి. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

బీసీల పక్షపాతి సీఎం జగన్



ఉప్పాడ నారాయణమ్మను సత్కరిస్తున్న డొంకూరు గ్రామపెద్దలు

ఇచ్ఛాపురం రూరల్: బీసీల పక్షపాతిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందరి మదిలో చిరస్థాయిగా నిలుస్తారని వైస్ ఎంపీపీ దున్న గురుమూర్తి అన్నారు. జెడ్పీ చైర్‌పర్సన్‌గా పదవీ స్వీకరణ చేయబోతున్న ఇచ్ఛాపురం జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మను బూర్జపాడు గ్రామ పంచాయతీ ప్రజలు ఆదివారం ఈదుపురంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ బుడ్డ కళ్యాణ్, పంచాయతీ పెద్దలు, యువజన సంఘ నాయకులు పాల్గొన్నారు.